భారత సర్వోన్నత న్యాయస్థానం
తీర్పు తేదీ:01.12.1951

(గౌరవ ప్రధాన న్యాయమూర్తి శ్రీ హరిలాల్ కనియా, గౌరవ న్యాయమూర్తులు సర్వ శ్రీ: సయ్యద్ ఫజల్ అలీ, పతంజలి శాస్త్రి, ముఖర్జీయ మరియు దాస్ గారులు)

రాంజీలాల్

*వర్సెస్*

ఆదాయపన్ను అధికారి, మోహిందర్‌ఘర్

భారత రాజ్యాంగంలోని, 14, 31(1), 32, 265వ నిబంధనలు(Articles) – పాటియాలా మరియు తూర్పు పంజాబ్ రాష్ట్రాల యొక్క సామాన్య నిబంధనల (పరిపాలన) అధ్యాదేశం (ordinance) (XVI/2005) – రాష్ట్రముల యొక్క సమాఖ్య – ఆదాయపు పన్నుకు సంబంధించిన - తేదీ 20.08.1948 నుండి అన్ని రాష్ట్రాలలో ఏకరూప చట్టమును ప్రవేశ పెట్టడము – పెండింగ్ లో ఉన్న ప్రొసీడింగ్ లు ఉనికిలో ఉన్న చట్టముతోనే పాలింపబడవలయునన్న నిబంధన – వివిధ రాష్ట్రాలలో వేరువేరు దామాషా లలో జరిగిన పన్ను మదింపు– సమన్యాయము–ప్రాథమిక హక్కు యొక్క ఉల్లంఘన – తేదీ 20.08.1948కు ముందు చేకూరిన ఆదాయమును పన్ను కొరకు చేసిన మదింపు– చట్ట బద్ధత – చట్టము యొక్క అధికారము క్రింద తప్ప ఆస్తి రిక్తపరచబడకూడదన్న ప్రాథమిక హక్కు – పన్ను విధింపునకు ఇది వర్తిస్తుందా - 31 (1) మరియు 265వ నిబంధనలు(Articles) యొక్క పరిధి – పన్ను చట్టముల నుండి రక్షణ కొరకు 32వ నిబంధన(Article) ను వర్తింపచేయుట –నిర్వహణ.

అన్ని ఒప్పంద రాష్ట్రాలలోని న్యాయ స్థానాల మరియు ఇతర అధికారుల వద్ద పెండింగ్ లో ఉన్న అన్ని ప్రొసీడింగ్ లు ఆయా ఒప్పంద రాష్ట్రాలలో తేదీ 20.08.1948 కు ముందు అమలులో ఉన్న చట్టాలకు అనుగుణముగానే పరిష్కారము చేయబడవలయునన్న నిబంధనతో , నియుక్తమైన రోజు (అంటే 20.08.1948) నుండి పాటియాల రాష్ట్రములో అమలులో ఉన్న అన్ని చట్టాలు సమాఖ్యలోని అన్ని ప్రాంతాలకు సందర్భోచితముగా వర్తింపబడజేయాలని , తేదీ 02.02.1949న అమలులోనికి వచ్చిన పాటియాలా మరియు తూర్పు పంజాబ్ రాష్ట్రాల యొక్క సామాన్య నిబంధనల (పరిపాలన) అధ్యాదేశం ( ordinance) ( XVI/2005) లోని సెక్షన్-3(1) మరియు తేదీ 20.08.1948 న అమలులోనికి వచ్చిన , తిరిగి చట్టబద్ధం చేయబడిన మునుపటి అధ్యాదేశం ( ordinance) లోని సెక్షన్-3, నిర్ధేశిస్తున్నది. ఒప్పంద రాష్ట్రాలలో ఒకటైన కపుర్తలాలో ఆ నాటికి ఆదాయ పన్ను చట్టము అమలులో ఉన్నది కానీ దాని క్రింద చెల్లించాల్సిన పన్ను దామాషా పాటియాలా ఆదాయపు పన్ను చట్టము క్రింది దానికంటే తక్కువగా ఉన్నది , మరియు మరొక ఒప్పంద రాష్ట్రమైన నభా లో ఆదాయపు పన్ను చట్టం ఏదీ లేదు. తేదీ 12.04.1948 తో ముగిసిన (ఆదాయపు పన్ను) మదింపు సంవత్సరానికి గానూ, అధ్యాదేశం ( ordinance) యొక్క 3వ సెక్షన్ లోని ప్రొవిజో కు అనుగుణముగా కపుర్తలా రాష్ట్రములోని పన్ను చెల్లింపుదారులు కపుర్తలా ఆదాయపు పన్ను చట్టములో పొందుపరచబడిన స్వల్ప దామాషా క్రింద మదింపు చేయబడినారు , మరియు తేదీ 12.04.1948కి ముందు నభా రాష్ట్రములో ఏ ఆదాయపు పన్ను చట్టము లేనందువలన మరియు అందువలన ఆదాయపు పన్నులు ఏవియు నభా లో పెండింగ్ లో లేనందువలన , నభా రాష్ట్రములోని పన్ను చెల్లింపుదారులు పాటియాలా చట్టములో పొందుపరచబడిన అధిక దామాషా క్రింద మదింపు చేయబడినారు. నభా రాష్ట్రములో నివసిస్తున్నందువలన పాటియాలా చట్టం కింద మదింపు చేయబడిన పన్ను చెల్లింపుదారుడైన , ప్రస్తుత దరఖాస్తుదారుడు, i) అతడు కపుర్తలాలోని పన్ను చెల్లింపుదారులు మదింపు కాబడిన దామాషా కంటే

అధిక దామాషా లో తాను మదింపు కాబడినందున రాజ్యాంగములోని 14వ ఆర్టికల్ హామీ ఇస్తున్న చట్ట దృష్ట్యా సమానత మరియు చట్ట సమాన రక్షణ అనే ప్రాథమిక హక్కు నిరాకరణకు గురయ్యారని , ii) పాటియాలా ఆదాయపు పన్ను చట్టాన్ని నభాలో అమలులోకి తెచ్చిన అధ్యాదేశం ( ఆర్డినెన్స్) తేదీ 20.08.1948న మాత్రమే చట్టబద్ధం కాబడినందున , అది తేదీ 12.04.1948తో ముగిసిన సంవత్సరములో పొందబడిన ఆదాయానికి గాను పన్ను విధించే అధికారాన్ని పూర్వ అన్వయముతో ఇవ్వజాలదు, మరియు అందువలన చట్టబద్ధ అధికారం క్రింద తప్ప ఎవరి ఆస్తి కూడా రిక్తపరచబడదు అని రాజ్యాంగములోని 31(1) క్రింద ఇవ్వబడిన హామీ తో కూడిన ప్రాథమిక హక్కు యొక్క ఉల్లంఘనతో ఆతడు బెదిరించబడినాడు అని అన్న అంశముల మీద ఆ మదింపును రద్దు చేస్తూ శేర్శియోరరీ(certiorari) ఆదేశం ( writ) ను జారీ చేయాలని కోరుతూ రాజ్యాంగములోని 32వ ఆర్టికల్ క్రింద దరఖాస్తు చేసుకొనడమైనది:

తీర్పు:

(i) కపుర్తలా మరియు నభా లోని పన్ను చెల్లింపుదారుల మధ్య వివక్షత అనేది ఏదైనా ఉంటే , అది అధ్యాదేశం(ఆర్డినెన్స్) వలన కాక నభాలో ఆదాయపు పన్ను చట్టం లేనందువలన నభా చెల్లింపుదారులకు వ్యతిరేకముగా మదింపుకు సంబంధించి ఏ కేసు పెండిగులో లేని పరిస్థితి వలన మాత్రమే సంభవించినది మరియు అదీ కాక పెండింగ్‌లో ఉన్న ప్రొసీడింగ్‌లు హక్కులు మరియు బాధ్యతలు ఉత్పన్నమైన మరియు ఆ ప్రొసీడింగ్ లు మొదలైన సమయానికి అమలులో ఉన్న చట్టానికి అనుగుణముగానే ముగింపబడవలయును అన్నది , సమాన రక్షణ అంశము క్రింద అంగీకారయోగ్యమైన పన్ను చెల్లింపుదారుల సహేతుక వర్గీకరణపై ఆధారపడిన సహేతుక చట్టమై ఉన్నది

(ii) రాజ్యాంగములోని 265వ ఆర్టికల్ లో , చట్టరీత్యా తప్ప పన్ను విధింపబడరాదు లేదా వసూలు చేయబడరాదు అన్న ప్రత్యేక నిబంధన ఉన్నందున , పన్ను విధింపు లేక వసూలు ద్వారా కాక ఇతరముగా ఆస్తిని రిక్తం చేయడము గురించినదే ఆర్టికల్31లోని క్లాజ్ –1 అని భావించాలి మరియు ఆర్టికల్ 265 క్రింద లభ్యం చేయబడుతున్న హక్కు రాజ్యాంగంలోని III విభాగము క్రింద లభ్యమైన హక్కు కాకపోవడము వలన అది ఆర్టికల్ 32 క్రింద అమలుచేయబడజాలదు.

ప్రాధమిక న్యాయనిర్ణయాధికార పరిధి: దరఖాస్తు నెం. 135/1950

శేర్శియోరరీ ఆదేశము (రిట్) రూపకముగా మరియు నిషేధాజ్ఞ కొరకు రాజ్యాంగములోని 32వ ఆర్టికల్ క్రింద చేయబడిన దరఖాస్తు.

దరఖాస్తుదారుని తరపున: డాక్టర్ టేక్ చంద్ (వారితో పాటు హర్దయాల్ హోర్డీ మరియు జింద్రాలాల్).

ప్రతివాది తరపున:ఎం సి . సెతల్వాద్, భారత అటార్నీ జనరల్ (వారితో పాటు ఎస్ఎం సిక్రి).

తేదీ 12.01.1951న గౌరవ న్యాయమూర్తి శ్రీ దాస్ గారిచే వెలువరించబడిన (ఈ) కోర్టు యొక్క తీర్పు:–

దరఖాస్తుదారునికి రాజ్యాంగంలోని ఆర్టికల్ లు 14 మరియు 31 క్రింద హామీ ఇవ్వబడిన ప్రాథమిక హక్కులుగా అతడు క్లెయిమ్ చేస్తున్న హక్కుల పరిరక్షణ కోసం తగిన ఆదేశముల కొరకై రాజ్యాంగములోని ఆర్టికల్ 32 క్రింద ఈ దరఖాస్తు దాఖలు చేయబడినది. దరఖాస్తుదారుని ప్రయోజనాలకు సమానమైన ప్రయోజనములు కలిగిన అసంఖ్యాకులైన వ్యక్తుల హక్కులు ఈ కేసులోని నిర్ణయం పై ఆధారపడి ఉండడం వలన ఇది ఒక పరీక్షాపూర్వకమైన కేసు అని మాకు తెలుపబడినది.

ఈ దరఖాస్తునకు సంబంధించిన వాస్తవాల విషయములో ఎటువంటి తీవ్ర విభేదాలు లేవు. అవి సంక్షిప్తముగా ఈ క్రింది విధముగా ఉన్నాయి:

భారత ప్రభుత్వం యొక్క సమ్మతి మరియు హామీతో పాటియాలా మరియు నభా రాష్ట్రములతో కలిపి ఎనిమిది పంజాబ్ రాష్ట్రాల పాలకులు తేదీ 05.05.1948న వారి వారి ప్రాంతాలనన్నింటిని ఉమ్మడి కార్యనిర్వాహక వ్యవస్థ, చట్టసభ మరియు న్యాయవ్యవస్థతో కూడిన , ఇక ముందు సంక్షిప్తముగా 'పెప్సు' అని పిలువబడే పాటియాలా మరియు తూర్పు పంజాబ్ రాష్ట్రాల సమాఖ్య అనే ఒకే రాష్ట్రముగా సంఘటిత పరచబడాలనే ఒడంబడికకు రావడం జరిగినది. ఆ ఒడంబడికలోని ఆర్టికల్– III(6) ప్రకారం అప్పటి పాటియాలా యొక్క పాలకుడు పాలక సమితి యొక్క మొదటి అధ్యక్షుడు లేదా రాజ్ ప్రముఖ్ గా ఐ అతని జీవిత పర్యంతము ఆ అధికారాన్ని కలిగి ఉండడం జరిగినది. ఆ ఒడంబడికలోని ఆర్టికల్ VI ఈ క్రింది విధంగా ఉన్నది:–

"(1) తేదీ 20.08.1948 దాటకుండా ఎంత వీలైతే అంతా త్వరగా ప్రతి ఒప్పందపు రాష్ట్రం యొక్క పాలకుడు తన రాష్ట్రం యొక్క పరిపాలనను రాజ్ ప్రముఖ్ నకు అప్పగించవలయును మరియు దానిమీదట,

(ఎ) ఆ ఒప్పందపు రాష్ట్రము యొక్క పాలనకు సంబంధించి దాని పాలకునికి గల అన్ని హక్కులూ , ఆధికారాలూ మరియు న్యాయనిర్ణయ ఆధికారపరిధి సమాఖ్యకు సంక్రమిస్తుంది మరియు దాని తరువాత అవి ఒప్పందములో చెప్పబడినట్లు కానీ లేక దాని క్రింద చేయబడే రాజ్యాంగము ప్రకారము మాత్రమే వినియోగించబడవలయును;

(బి) ఒప్పందపు రాష్ట్రము యొక్క పాలనకు సంబంధించి పాలకు నికి గల విధులు మరియు బాధ్యతలు సమాఖ్యకే సంక్రమిస్తాయి మరియు వానిని అదియే (సమాఖ్యయే) నిర్వర్తించవలసి ఉంటుంది;

(సి) ఒప్పందపు రాష్ట్రము యొక్క అన్ని ఆస్తులు మరియు అప్పులు సమాఖ్య యొక్క ఆస్తులు మరియు అప్పులుగానే అవుతాయి, మరియు

**(డి)** ఒప్పందపు రాష్ట్రము యొక్క సైనిక బలగాలు ఏమైనా ఉంటే అవి సమాఖ్య యొక్క సైనిక బలగాలు అవుతాయి."

భారత రాజ్యాం గమునకు మరియు ఒడంబడిక అమరికకు లోబడి సమాఖ్య కొరకు ఏకాత్మక రాజ్యాంగాన్ని రూపొందించ డం కొరకు రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేయడానికి ఆర్టికల్–X నిబంధిస్తున్నది. ఎన్నికైన చట్టసభ ఏర్పడే వరకు సమాఖ్యకు తాత్కాలిక చట్టసభ గా రాజ్యాంగ నిర్మాణ సభయే వ్యవహరించవలసి ఉంటుంది. ఆ ఆర్టికల్‌లోని 2వ క్లాజ్ యొక్క ప్రొవిజో ఈ క్రింది విధముగా ఉన్నది:–

"రాజ్యాంగ సభ రూపొందించిన రాజ్యాంగము రాజ్ ప్రముఖ్ ఆమోదం తో అమలులోనికి వచ్చు వరకు, సమాఖ్య యొక్క శాంతి మరియు సుపరిపాలన కోసం అవసరమైన అధ్యాదేశాలను జారీ చేయడానికి రాజ్ ప్రముఖ్ అధికారం కలిగి ఉంటారు , మరియు ఆ విధముగా జారీచేయబడిన అధ్యాదేశాలు అవి జారీ చేయబడిన నాటి నుండి ఆరు నెలల వరకు రాజ్యాంగ నిర్మాణ సభ ఆమోదించిన చట్టాల వలెనే చట్టబద్ధత కలిగి ఉంటాయి ; కానీ అట్టి అధ్యాదేశం ఏదైనా చట్టం ద్వారా నియం త్రణ లేదా అధిక్రమణ చేయబడవచ్చును"

తేదీ 15.07.1948న సమాఖ్య ప్రారంభించబడింది మరియు దాని తరువాత వివిధ ఒప్పంద రాష్ట్రాల యొక్క పరిపాలనను రాజ్ ప్రముఖ్ స్వీకరించడం జరిగినది. తేదీ 20.08.1948న **నభా** రాష్ట్రం యొక్క పరిపాలనను రాజ్ ప్రముఖ్ స్వీకరించినారు. అదే రోజున , తనకు సంక్రమించిన అధికారాన్ని వినియోగిస్తూ, పాటియాలా మరియు తూర్పు పంజాబ్ రాష్ట్రాల సమాఖ్య (పరిపాలనా) అధ్యాదేశం 2005 అని పిలువబడే అధ్యాదేశం (నెం. 1/2005)ను రాజ్ ప్రముఖ్ జారీ చేయడమైనది. ఈ అధ్యాదేశములోని క్రింద చెప్పబడిన అంశములు ప్రస్తుతం సంగతమైనవి;

"1. (2) ఏదైనా ఒప్పంద రాష్ట్రము లేదా రాష్ట్రాల యొక్క పరిపాలనను రాజ్ ప్రముఖ్ నకు అప్పగించిన తేదీ మరియు ఆనాటి నుండి ఒప్పంద రాష్ట్రాలలో ఉన్న అన్ని ప్రాంతాలలో ఇది(అధ్యాదేశం) వర్తింపజేయబడవలయును.

2. * * *

3. ఏ ఒప్పంద రాష్ట్రము యొక్క పరిపాలనైనా ముందు చెప్పినట్లుగా రాజ్ ప్రముఖ్ స్వీకరించిన నాటి నుండి, అధ్యాదేశం అమలులోనికి వచ్చిన నాటికి పాటియాలా రాష్ట్రములో అమలులో ఉన్న అన్ని చట్టాలు, అధ్యాదేశాలు , శాసనాలు , సూత్రాలు , నిబంధనలు , ప్రకటనలు , హిదాయత్‌లు మరియు హిర్మాన్స్-ఇ-షాహీ సంధర్భోచితముగా ఆ రాష్ట్రములోని అన్ని ప్రాంతాలకు వర్తిస్తాయి మరియు ఆనాటి నుండి అంతకు ముందు ఆ ఒప్పంద రాష్ట్రములో అమలులో ఉన్న అన్ని చట్టాలు రద్దు చేయబడవలయును:

కానీ , ఈ అధ్యాదేశములో లేదా మరేదైనా అధ్యాదేశములో ఏమి చెప్పబడి ఉన్నప్పటికీ, ఆనాటికి అట్టి ఒప్పంద రాష్ట్రములోని కోర్టుల ముందు మరియు అధికారుల ముందు పెండింగ్ లో ఉన్న ఏవిధమైన ప్రొసీడింగ్ లు అయినా , ఆ సమయానికి ఆ ఒప్పంద రాష్ట్రములో అమలులో ఉన్న చట్టాలకు అనుగుణముగానే పరిష్కరింపబడవలయును"

3వ సెక్షన్ క్రింద అమలుపరచబడిన చట్టాలు మొదలైన వాటి స్వీకరణ గురించి 6వ సెక్షన్ తెలుపుచున్నది, మరియు ఇతర విషయాలతోపాటు, పాటియాలా రాష్ట్ర చట్టాలు మొదలైన వాటి వంటిని గూర్చిన ఏదైనా ప్రసక్తిని రాష్ట్రాల సమాఖ్యను గూర్చిన ప్రసక్తిగానే అన్వయించుకోవలసి ఉంటుంది. పాటియాలా ఆదాయపన్ను చట్టము 2001 మరియు దాని క్రింద చేయబడిన సూత్రములను గూర్చి ప్రకటిస్తూ రెవెన్యూ కార్యదర్శి సంతకం తో ఒక ప్రకటన (నం.35, తేదీ 27-5-05/11-9-1948) జారీ చేయబడడముతో, దీనికి సంబంధించి ఆయా రాష్ట్రాలలో అప్పటికీ పెండిగ్ లో ఉన్న ప్రొసీడింగ్ లను

మినహాయించి, అమలులో ఉన్న చట్టము లేదా చట్టములు రద్దు చేయబడినవి. ఆనాటికి ముందు **నభా** రాష్ట్రాలోని పౌరులపై ఆదాయపు పన్ను విధించే చట్టము ఏది లేదన్న విషయము ఇక్కడ చెప్పబడవలయును. ఒప్పంద రాష్ట్రాలైన **నభా మరియు నలగఢ్** లకు సంబంధించిన వ్యక్తులు పాటియాలా ఆదాయపు పన్ను చట్టము 2001 క్రింద ఆదాయపు పన్ను నిమిత్తము మదింపు చేయబడుతారని తెలుపుతూ, తేదీ 14.11.1948న ఆదాయపు పన్ను కమీషనర్ ఒక ప్రకటన (నెం.4, తేదీ 29-7-2005)ను జారీ చేయడమైనది. పన్ను పరిధిలోనికి వచ్చు ఆదాయము కలిగిన ఈ రాష్ట్రాల ప్రజలు 'ఆదాయపు పన్ను విభాగము యొక్క తనిఖీల కోసం క్రమమైన మరియు సరైన లెక్కలను ఉంచవలయును', అని పేర్కొనడం జరిగింది. రాజ్ ప్రముఖ్ చే జారీ చేయబడి , ఈ క్రింద చెప్పబడిన విధముగా ఉన్న **పాటియాలా మరియు తూర్పు పంజాబ్ రాష్ట్రాల సమాఖ్య సాధారణ అంశముల (పరిపాలనా) అధ్యాదేశం 2006** అని పిలువబడే అధ్యాదేశం నెం. XVI ద్వారా తేదీ 02.02.1949న అధ్యాదేశం 1/2005 రద్దు చేయబడినది:

"**3.** (1) నిర్ధారిత దినము నుండి , ఆనాటికి పాటియాలా రాష్ట్రములో అమలులో ఉన్న అన్ని చట్టములు మరియు సూత్రములు , నిబంధనలు, ఉప నిబంధనావళి మరియు వాని క్రింద చేయబడిన ప్రకటనలు మరియు చట్టబద్ధత కలిగిన ఇతర అన్ని అంశములు సందర్భోచితముగా సమాఖ్యలోని అన్ని ప్రాంతములకు వర్తిస్తున్నందున, ఆనాటికి ముందు ఇతర ఒప్పంద రాష్ట్రములలో అమలులో ఉన్న అన్ని చట్టములు ప్రభావాన్ని కోల్పోతాయి.

కానీ , ఈ అధ్యాదేశములో ఏమి చెప్పబడియున్నప్పటికీ , ఏదయినా ఒప్పంద రాష్ట్రములోని న్యాయస్థానములు మరియు అధికారుల ముందు ఆనాటికి పెండింగ్ లో ఉన్న అన్ని దావాలు , అప్పీళ్లు, రివిజనులు, దరఖాస్తులు, సమీక్షలు, అమలులు మరియు ఇతర ప్రొసీడింగ్‌లు , లేదా వీనిలో ఏవైనా కానీ,

అవి సివిల్ లేదా క్రిమినల్ లేదా రెవెన్యూ సంబంధమైనవి అయినా , ఒప్పందపు రాష్ట్రములో నిర్ధారిత దినమునకు ముందు అమలులో ఉండి ఆయా ప్రొసీడింగ్ లకు వర్తించే చట్టాలకు అనుగుణముగానే అవి పరిష్కరింపబడవలయును".

సెక్షన్ 2 (a) ద్వారా తేదీ 20.08.1948నకు సమతుల్యమైన 2005 , **భాదన్** యొక్క 5వ దినమును "నిర్ధారిత దినము " గా నిర్వచించడం జరిగినది. అధ్యాదేశం 1/2005 లోని 6వ సెక్షన్ కు సమానముగా స్వీకరణను పొందుపరుస్తున్న ఒక సెక్షన్ దీనిలో ఉన్నది . తేదీ 13.04.1949న జారీ చేయబడి అదేరోజున అమలులోకి తేబడిన ఆర్థిక అధ్యాదేశముగా పిలువబడే అధ్యాదేశం నెం.1/2006 అనబడే మరొక అధ్యాదేశమును గూర్చి ఇక్కడ ప్రస్తావించవలసి ఉన్నది. ఆ అధ్యాదేశములోని 5వ సెక్షన్ పాటియాలా ఆదాయపు పన్ను చట్టము , 2001నకు చాలా సవరణలను ప్రవేశపెట్టి నది. ఇది ఆ చట్టంలోని 3 మరియు 34వ సెక్షన్ లను మార్చినది మరియు 23( b) అనే నూతన సెక్షన్ ను ఇందులో ప్రవేశపెట్టినది. ఈ అధ్యాదేశం యొక్క 6వ సెక్షన్ ఈ క్రింది విధముగా ఉన్నది:

"**6**. సం.2006ము బైసాఖ్ యొక్క మొదటి రోజుతో ప్రారంభమయ్యే మదింపు సంవత్సరమునకు గాను, అనగా సం.2005వ చెట్ యొక్క చివరి దినముతో ముగిసే మునుపటి సంవత్సర మునకు సంబంధించిన లాభాలు మరియు రాబడులను గూర్చిన ఆదాయపు గణన గురించి,–

**(ఎ)** ఈ అధ్యాదేశంలోని రెండవ షెడ్యూల్ యొక్క మొదటి విభాగములో నిర్దేశించబడిన దామాషా ప్రకారం ఆదాయపు పన్ను విధించబడవలయును, మరియు

**(బి)** పాటియాలా ఆదాయపు పన్ను చట్టం , 2001 లోని 55వ సెక్షన్ కొరకు, అదనపు పన్ను యొక్క దామాషా ఈ అధ్యాదేశంలోని రెండవ షెడ్యూల్‌లోని , విభాగము– IIలో నిర్దేశించినవిధముగా ఉండవలయును".

ఈ నేపథ్యంలోనే ప్రస్తుత దరఖాస్తునకు దారితీసిన పరిస్తితులను పరిగణించవలసి ఉన్నది.

దరఖాస్తుదారుడు పూర్వము **నభా** రాష్ట్రము నుండి పెప్సులో ఉన్న **మొహిందర్‌ఘర్** జిల్లాలోని అటెలి వాసి అయి ఉన్నారు. రఘునాథ్ రాయ్ రామ్ పర్షద్ అనే పేరుతో చాలా సంవత్సరాలుగా అటెలిలో వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. **నభా** రాష్ట్రములో అటువంటి పన్ను ఏ చట్టం ద్వారా విధించబడనందున అతను ఆదాయపు పన్ను ను చెల్లించియుండలేదు. ఆదాయపు పన్ను 2006వ సంవత్సరము (13-4-1949 నుండి 12-4- 1950) గాను సంబంధించి అంతకు మునుపటి సంవత్సరము (13-4-1948 నుండి 12-4-1949 వరకు) నకు సంబంధించిన ఆదాయమును తెలుపుతూ వివరణిక(return) ను దాఖలు చేయవలసినదిగా కోరుతూ , పాటియాలా ఆదాయపు పన్ను చట్టం , 2001లోని 22(2) మరియు 88 సెక్షన్ ల క్రింద తేదీ 20.10.1949న దరఖాస్తుదారునికి ఒక నోటీసు అందచడం జరిగినది. దరఖాస్తుదారుడు తేదీ 04.12.1949న 2006వ సంవత్సరానికి గాను తన వివరణికను దాఖలు చేయడమూ , మరియు తేదీ 14.02.1950న అతడు ఆదాయపు పన్ను కొరకు మదింపు చేయబడడము జరిగినది. 2005 చెట్ యొక్క చివరి దినముతో ముగిసే సంవత్సరము అంటే తేదీ 13.04.1948 నుండి తేదీ 12.04.1949 వరకు గల సంవత్సరానికి గాను తన వివరణికను దాఖలు చేయమని కోరుతూ 34వ సెక్షన్ క్రింద ఇవ్వబడిన నోటీసును దారఖాస్తుదారుడు తేదీ 23.05.1950న అందుకున్నారు. ఈ వివరణికలో అతడు అంతకు మునుపటి సంవత్సరం అంటే 2004 (అనగా, 13-4-1947 నుండి 12-4-1948 వరకు) నకు సంబంధించిన ఆదాయమును స్పష్టము చేయవలసి ఉన్నది. దరఖాస్తుదారుడు **అటెలు మరియు కనీనా** లో ఉన్న ఇతర మదింపుదారులతో పాటు 2005వ సంవత్సరానికి సంబంధించి మదింపు కొనసాగించవలదు అని కోరుతూ , తేదీ 09.07.1950న ఆదాయపన్ను అధికారి ముందు ఒక దరఖాస్తును దాఖలు చేసినట్లుగా తెలుస్తున్నది , కానీ ఆదాయపు పన్ను అధికారి తనకు న్యాయ సమ్మతముగా తోచిన విధముగా ఆదాయపన్ను చట్టములోని 22(4)తోపాటు చదవబడిన 34(4) సెక్షన్ క్రింద దరఖాస్తుదారుడిని మదింపు చేయడం జరిగినది. తన

స్థితిలోనే ఉన్న ఇతర మదింపుదారులతో కలిపి దారఖాస్తుదారుడు ఆదాయపు పన్ను కమిషనర్ మరియు రెవెన్యూ కేంద్ర మండలి లకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఏవిధమైన ఫలితం లేకుండా పోయింది. 2005 మరియు 2006 రెండు సంవత్సరాలలో మదింపులలో దేనికీ వ్యతిరేకంగా పాటియాలా ఆదాయపు పన్ను చట్టం కింద అధికారిక అప్పీల్ దేనిని కూడా దరఖాస్తుదారుడు దాఖలు చేసినట్లుగా తెలియడం లేదు. 2004 మరియు 2005 సంవత్సరాలలో దరఖాస్తుదారుడు పొందిన ఆదాయము యొక్క మదింపులను రద్దు చేయడము మరియు ఇతర ఉపశమనలకు సంబంధిచి శేర్శి యోరరీ రిట్ ద్వారా ఆదేశములను కోరుతూ, రాజ్యాంగములోని ఆర్టికల్ 32 క్రింద దారఖాస్తుదారుడు తేదీ 10.08.1950న ఈ కోర్టు ముందు దరఖాస్తును దాఖలు చేసుకోవడం జరిగినది. ఈ దరఖాస్తు పెండింగ్‌లో ఉండగానే, పన్నును చెల్లించనట్లైతే జరిమానా విధించబడుతుందని తెలుపుతూ 46వ సెక్షన్ క్రింద ఆదాయపు పన్ను అధికారులు ఒక నోటీసును జారీ చేయడం జరిగినది. రాజ్యాంగములోని 14 ఆర్టికల్ హామీ ఇస్తున్న చట్ట దృష్ట్యా సమానత మరియు చట్ట సమాన రీత్యా సమాన రక్షణ అనే ప్రాధమిక హక్కు తనకు రిక్తం చేయబడ్డది అన్నది దరఖాస్తుదారుని యొక్క మొట్టమొదటి వాదన అయి ఉన్నది. అతని దరఖాస్తులోని 10 మరియు 11 పేరాల్లో అతని యొక్క వ్యధలు చెప్పబడియున్నవి. **పెప్సు**లో చేర్చబడియున్న **కపుర్తలా**లోని ప్రజలు తేదీ 20.08.1948నకు ముందు కాలానికి గాను **కపుర్తలా** ఆదాయపు పన్ను చట్టం 2001 క్రింద ఉన్న తక్కువ దామాషా ప్రకారం నిర్ణయించబడిన ఆదాయపు పన్నును చెల్లించవలసి ఉందని కోరబడగా , తేదీ 20.08.1948 సంవత్సరమునకు ముందు కాలానికి గాను ఏ విధమైన పన్నును చెల్లించాల్సిన అవసరం లేని **నభా** ప్రజలు **పాటియాలా**లోని ఆధిక దామాషా ప్రకారము పన్నును చెల్లించవలసి వస్తున్నదని మరియు ఈ విధమైన వివక్షత ఆర్టికల్ 14 లోని అంశములను భంగపరుస్తున్నదని ఇందులో చెప్పబడియున్నది. ఈ దరఖాస్తునకు వ్యతిరేకముగా, అప్పటి **పంజాబ్** మరియు **పెప్సు** నకు ఆదాయ పన్ను కమిషనర్‌గా ఉండి ప్రస్తుతము న్యూ ఢిల్లీ లో (ఆదాయపు పన్ను) తనిఖీల అదనపు డైరెక్టర్ గా ఉన్న

సర్దార్ గుర్బాక్స్ సింగ్ దాఖలు చేసిన అఫిడవిట్‌లోని 10వ పేరా ద్వారా ఈ వాదనను ఖండించడము జరిగినది. 2005వ మదింపు సంవత్సరానికి సంబంధించి తేదీ 20.08.1948నాటికి కేసులు పెండింగ్ లో ఉన్న **కపుర్తలా**లోని మదింపుదారులను కపుర్తల ఆదాయపు పన్ను చట్టం లో నిర్ధేశింపబడిన దామాషా క్రింద మదింపు చేయడం జరిగినదని కానీ 2006 మదింపు సంవత్సరానికిగాను పాటియాలా ఆదాయపు పన్ను చట్ట ము యొక్క అంశములు మరియు దాని లో నిర్ధేశింపబడిన దామాషాలను **కపుర్తలా**తో సహా **పెప్సు**లోని అన్ని ప్రాంతాల కు సమానముగా వర్తింపజేయడం జరిగినదని ఇందులో చెప్పడం జరిగినది. ఇందుకు జవాబుగా దారఖాస్తుదారుడు దాఖలు చేసుకున్నా అఫిడవిట్ లో ఈ ఆరోపణ త్రోసిపుచ్చబడలేదు. పెండింగ్ లో ఉన్న ప్రొసీడింగ్ లు ప్రారంభించబడినప్పుడు వానికి వర్తించే చట్టం ప్రకారమే అవి పరిష్కరింపబడాలని తెలుపుతున్న, అధ్యాదేశం నెం.14/2006 లోని 3(1) సెక్షన్ యొక్క ప్రొవిజో లో తిరిగి చెప్పబడిన అధ్యాదేశము 1/2005లోని 3వ సెక్షన్ యొక్క ప్రొవిజో క్రింద 2005వ సంవత్సరానికిగాను **కపూర్తలా** మదింపుదారుల యొక్క మదింపు పాత **కపూర్తలా** దామాషా ప్రకారం జరిగినట్లుగా స్పష్టం అవుతున్నది. తేదీ 20.08.1948న నాటికి **నభా** లో ఏ విధమైన ఆదాయపు పన్ను చట్టము లేనందున ఆనాటికి **నభా** మదింపుదారులకు వ్యతిరేకముగా ఏ విధమైన మదింపు కేసులు పెండిగ్ లో లేవు, అందువలన అట్టి మదింపుదారులకు వ్యతిరేకముగా పెండింగ్ లో ఉన్న ఏ విధమైన ప్రొసీడింగ్ లు పరిష్కరింపబడే అవకాశం లేదు. ఈ పరిస్థితిలో వివక్షత అన్న అంశముగా వీరికి ఏ విధమైన వ్యథ ఉండడానికి ఆస్కారము లేదు. వివక్షత ఏదైనా ఉంటే అది ఈ రెండు అధ్యాదేశాల వలన కాక, **నభా** లో ఆదాయపు పన్ను చట్టం లేని కారణాన **నభా** మదింపుదారులకు వ్యతిరేకముగా ఏ మదింపు కేసులూ పెండింగ్ లో లేని పరిస్థితుల వలన మాత్రమే సంభవించినది. అదీ కాక పెండింగ్‌లో ఉన్న ప్రొసీడింగ్‌లు హక్కులు మరియు బాధ్యతలు ఉత్పన్నమైన మరియు ఆ ప్రొసీడింగ్ లు మొదలైన సమయానికి అమలులో ఉన్న చట్టానికి అనుగుణముగానే ముగింపబడవలయును అన్నది , సమాన రక్షణ అంశము క్రింద

అంగీకారయోగ్యమైన పన్ను చెల్లింపుదారుల సహేతుక వర్గీకరణపై ఆధారపడిన సహేతుక చట్టమై ఉన్నది మరియు దీని గురించి ఏ విధమైన ఆక్షేపణ చేయబడజాలదు. మా అభిప్రాయములో ఆర్టికల్ 14 క్రింద ప్రాథమిక హక్కు యొక్క ఉల్లంఘన ఆరోపణ ఏ విధముగాను రుజువు కాబడలేదు.

రాజ్ ప్రముఖ్ తేదీ 20.08.1948న **నభా** రాష్ట్ర పరిపాలనను వహించినందున మరియు పాటియాలా ఆదాయపు పన్ను చట్టం 2001 తో పాటు పాటియాలా చట్టములు తేదీ 20.08.1948 నుండి వర్తనలోనికి వచ్చినందున , తేదీ 20.08.1948కి ముందు దరఖాస్తుదారుడి యొక్క ఆదాయాన్ని పన్ను కొరకు మదింపు చేయడం అనేది పూర్తిగా చట్టవిరుద్ధము మరియు ఆ అధ్యాదేశాలచే నిర్దేశింపబడనిదీ, మరియు ఆ విధముగా చట్టవిరుద్ధముగా మదింపు చేయబడిన పన్నును కట్టమని ప్రభుత్వము పట్టుబట్టడం అనేది , రాజ్యాంగములోని 31 (1) ఆర్టికల్ క్రింద దరఖాస్తుదారునికి ఆస్తి హక్కును గురించి హామీ కల్పిస్తున్న ప్రాథమిక హక్కుపై దాడి చేయడమే అవుతుందని , దరఖాస్తును బలపరుస్తున్న డా. టేక్ చంద్ వాదించినారు.

ఆర్టికల్ 31(1) ఈ క్రింది విధంగా ఉన్నది:

"(1) చట్టాధికారం వలన తప్ప ఏ వ్యక్తి యొక్క ఆస్తి కూడా రిక్తపరచబడకూడదు."

"బ్రిటిష్ ఇండియాలో" అన్న పదాలు లేకుండా, భారత ప్రభుత్వ చట్టం ,1935 లోని సెక్షన్ 299 యొక్క ఉప సెక్షన్ (1)ను ఆర్టికల్ 31 లోని 1వ క్లాజ్ లో పునర్వ్యక్తీకరణ చేసిన విషయము గమనించవలసి ఉంటుంది. తదుపరి **"ఆర్థికము"** ను గురించి వ్యవహరిస్తున్న XII విభాగములోని 265వ ఆర్టికల్ ను ఉదహరించవలసి ఉన్నది. చట్టాధికారం వలన తప్ప ఏ విధమైన పన్నును విధించడము లేదా వసూలు చేయడం చేయరాదని ఈ ఆర్టికల్ నిర్ధేశిస్తున్నది. దీనికి సమానమైన నిర్దేశన ఏదీ 'భారత ప్రభుత్వ చట్టం ,1935 లోని సంబంధిత అధ్యాయంలో ఉండి ఉండలేదు. ఒకవేళ ఆర్టికల్

31(1 ) యొక్క అన్వయం ప్రకారం పన్ను వసూలు అనేది ఆస్తిని రిక్తపరచడమే అయి ఉన్నట్లైతే, మరలా ఆర్టికల్ 265 లో ప్రత్యేక నిర్దేశన చేయడములో అర్థం ఉండదు. అందువలన ఆర్టికల్ 31(1 ) పన్నుల యొక్క విధింపు మరియు వసూలుకు సంబందించి కాక ఆస్తినిరిక్తపరచడం అనే దానితో వ్యవహరిస్తున్నది కానట్లైతే ఆర్టికల్ 265 పూర్తిగా అనవసరమైనది అవుతుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో పోలీసు ఆధికారము లేదా సర్వాధికార వినియోగము నుండి పన్ను విధింపు అధికారం ప్రత్యేకమైనదిగా పరిగణించబడుతుంది. మన రాజ్యాంగము కూడా ఆస్తి యొక్క తప్పనిసరి (అధికార పూర్వక) స్వాధీనత నుండి పన్ను విధింపును ప్రత్యేకముగా పరిగణిస్తున్నది మరియు చట్టాధికారం వలన తప్ప పన్ను విధింపు నుండి రక్షణ కల్పిస్తూ ప్రత్యేకమైన నిర్దేశనను కలిగియున్నది. ఈ వ్యాఖ్యానము సరియినది కాదా అని , డా. టేక్ చంద్ గారిని ప్రశ్నించినప్పుడు , వారికి తెలిపిన ఈ అభిప్రాయాన్ని ఖండన చేయగల ఒప్పిదమైన సమాధానాన్ని ఇవ్వలేకపోయినారు. మా అభిప్రాయం ప్రకారం , చట్టాధికారం వలన కాకుండా పన్ను వసూలు మరియు విధింపు నుండి రక్షణ అనేది నేరుగా ఆర్టికల్ 265 నుండి లభిస్తున్నది మరియు ఇది ఆర్టికల్ 31(1) నుండి లభ్యము కావడము లేదు. ఆర్టికల్ 265 రాజ్యాంగంలోని IIIవ విభాగములో లేనందువలన , ఇది కల్పిస్తున్న రక్షణ , ఆర్టికల్ 32 క్రింద కోర్టు ముందు దాఖలు చేయబడిన దరఖాస్తు ద్వారా అమలు చేయగల ప్రాధమిక హక్కు ఐ ఉండలేదు. ఆర్టికల్ 265 క్రింద సంక్రమించిన హక్కు అమలు పరచకూడనిది అనడము మా ఉద్దేశ్యము కాదు. సరైన ప్రొసీడింగ్ ల అనుసరణ ద్వారా దీనిని తప్పకుండా అమలు చేయవచ్చు.

మేము చెప్పదలచుకున్నది ఏమిటంటే , ఆర్టికల్ 31(1) తో కలిపి చదవబడుతున్న ఆర్టికల్ 32 క్రింద ఈ కోర్టు ముందు ఉంచబడిన ఈ దరఖాస్తుకు సంబంధించినంతవరకు ఇది ఆపోహాజనితమైనది మరియు తప్పకుండా విఫలం కావలసినది అని మాత్రమే. ఆర్టికల్ 31(1) చట్టము ద్వారా తప్ప పన్నుల విధింపు మరియు వసూలు నుండి రక్షణ కల్పిస్తున్నది అన్న దానిపైనే డా. టేక్ చంద్ గారి

వాదన పూర్తిగా ఆధారపడి ఉన్నది మరియు చట్టబద్ధంగా వాని యొక్క సరి అయిన నిర్వచనం ప్రకారం **పెప్సు** అధ్యాదేశాలు పూర్వ అన్వయముతో ఆదాయపన్నును విధించనందున , చట్టము గూర్చిన పొరపాటు అభిప్రాయముతో , ఆదాయ పన్ను అధికారి తేదీ 20.08.1948కి ముందు పొందబడిన ఆదాయాన్ని పన్ను కొరకు తప్పుగా మదింపు చేసినారని మరియు దానివలన చట్ట రీత్యా కాకుండా ఇతరంగా ఆస్తి రిక్త పరచబడే బెదిరింపునకు , దరఖాస్తుదారుడు లోనవ్వడం జరిగిందని తెలుపడానికి (డా. టేక్ చంద్) ప్రయత్నం చేసినారు. చట్టరీత్యా కాకుండా పన్నుల విధింపు లేదా వసూలు నుండి రక్షణ అనేది ఆర్టికల్ 265 క్రింద లభ్యమవుతున్నది , కానీ ఆర్టికల్ 31(1) క్రింద కాదని మేము వచ్చిన అభిప్రాయము దృష్ట్యా, డా.టేక్ చంద్ గారు లేవనెత్తుతున్న ప్రశ్నలు నిజానికి తలెత్తకూడదు మరియు ఈ దరఖాస్తులో వానిని గురించిన అభిప్రాయాన్ని వెలువరించాల్సిన అవసరం లేదు. సరైన ప్రొసీడింగ్ లలో మాత్రమే ఈ ప్రశ్నలను లేవనెత్తవచ్చు కానీ ఆర్టికల్ 32 క్రింద వేయబడిన దరఖాస్తులో కాదు. ఆర్టికల్ 14 క్రింద కానీ లేదా ఆర్టికల్ 31(1 ) క్రింద కానీ దరఖాస్తుదారుని యొక్క ప్రాధమిక హక్కు ఉల్లంఘన జరగలేదన్న సాధారణ కారణము వలన మా తీర్పు నందు ఈ దరఖాస్తు విఫలమవుతున్నది. ఈ ప్రకారముగా ఈ దరఖాస్తును ఖర్చులతో త్రోసిపుచ్చుతున్నాము.

**దరఖాస్తు త్రోసిపుచ్చడమైనది.**

**అప్పీలుదారు తరపున న్యాయవాది : నౌనిత్ లాల్.**

**ప్రతివాది తరపున న్యాయవాది: PA మెహతా.**

_____